GHMC hmda TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assessments
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 16-5-2025 | పబ్లిషింగ్ [illegible] హైదరాబాద్

# నకిలీకుల సర్టిఫికెట్‌తో

# ఉద్యోగం...



**ఫిర్యాదులందిన విచారణలో జాప్యం ఎందుకు?!**

**ఆధిపత్య కులాలలో జన్మించిన వ్యక్తికి దళిత సర్టిఫికెట్ ఇచ్చింది ఎవరు?,**

**ఫిర్యాదులపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించదేమి??**

**రైతు వేదిక కుర్చీలు, మైకులను టెండర్లలో అకతవకలు...**

**అయినా విచారణకు ఆదేశించని ఉన్నతాధికారులు?**

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా దుమారం రేగుతున్న నకిలీ దళిత వ్యవసాయాధికారి పంచాయితీ**

(క్రైమ్ మిర్రర్ ఇన్వెస్టిగేషన్ ప్రతినిధి)

ఆధిపత్య కులాలలో జన్మించిన ఒక వ్యక్తి , ప్రభుత్వ ఉద్యోగాన్ని సంపాదించాలన్న దురాశతో, నకిలీ దళిత కులం సర్టిఫికెట్ ద్వారా ప్రభుత్వాన్ని మోసం చేసి ఏకంగా జిల్లా వ్యవసాయ అధికారిగా చలామణి అవుతున్న వైనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో చోటు చేసుకున్న ఈ సంఘటనపై దళిత సంఘాల నేతలు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ, ఇప్పటివరకు నకిలీ దళిత సర్టిఫికెట్ ద్వారా ప్రభుత్వాన్ని మోసగించి, దళితులకు దక్కాల్సిన ఉద్యోగాన్ని రాబందుల తన్నుకు వెళ్లిన సదరు అధికారిపై శాఖ పరమైన విచారణ ఆదేశించి, చర్యలు తీసుకోవడంలో రాష్ట్ర స్థాయి అధికారులు చేస్తున్న జాప్యం పట్ల వారు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.

దళిత సర్టిఫికెట్ తో జిల్లా వ్యవసాయ అధికారిగా చలామణి అవుతున్న ఉద్యోగి స్వదస్తూరితో తన సర్వీస్ రికార్డ్ రాసుకున్నాడని దళిత సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు. గత కొన్ని సంవత్సరాల క్రితమే ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చినప్పటికీ, అప్పుడున్న ఉన్నతాధికారులు అతడికి వంత పాడడం వల్ల, ఈ వ్యవహారం గుట్టుచప్పుడు కాకుండా సద్దుమణిగిందని పేర్కొంటున్నారు. దళిత కుల సర్టిఫికెట్ ద్వారా ఉన్నతాధికారిగా ఉద్యోగాన్ని సంపాదించిన సదరు వ్యక్తి, కిందిస్థాయి దళిత ఉద్యోగుల పట్ల అమానుషంగా వ్యవహరిస్తున్న తీరుపై పట్ల, వారు ఉన్నతాధికారులకు పిర్యాదులు చేసినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . తెలంగాణ వ్యవసాయ శాఖ కమిషనర్, ఎస్సి ఎస్టీ కమిషన్, వ్యవసాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ, ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కు వ్యవసాయ శాఖలో పనిచేస్తున్న కిందిస్థాయి దళిత సిబ్బంది ఫిర్యాదులు చేయగా, ఇప్పటివరకు నకిలీ కుల సర్టిఫికెట్ తో ఉద్యోగం వెలగబెడుతున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారిపై శాఖాపరమైన విచారణకు ఆదేశించకపోవడం విడ్డూరంగా ఉందంటున్నారు. అతగాడి ప్రవర్తన, నకిలీ కుల ధ్రువీకరణపై అందిన పిర్యాదులపై ఇప్పటి వరకు, విచారణ అంగుళం కూడా ముందుకు కదలకపోవడంపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.. ఇదే కాకుండా సదరు ఉన్నతాధికారి హయాంలో ఆహ్వానించిన రైతు వేదిక కుర్చీల, మైకుల టెండర్లలో అవకతవకలు జరిగినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నా. గత 14 సంవత్సరాల నుండి ఒకే ప్రాంతంలో పని చేస్తున్న ఆ ఉన్నతా అధికారి, కొంతమంది బడా ఆఫీసర్లు, రాజకీయ నాయకుల అండదండలతోనే తాను ఉన్నచోట నుండి కదలకుండా పైరవీలను సాగిస్తున్నాడని దళిత సంఘాల నేతలు అంటున్నారు. కిందిస్థాయి సిబ్బంది ఇచ్చిన పిర్యాదుపై ఉన్నత అధికారులు ఇప్పటికి విచారణకు ఆదేశించకపోవడం వెనుక, ఒక ఓఎస్డి అండదండలతోనే ఉన్నాయని ప్రచారం ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో సాగుతుంది.. జిల్లా ఉన్నత స్థాయి అధికారిగా ఒకరు నకిలీ కుల ధ్రువీకరణ పత్రం ద్వారా ఉద్యోగంలో కొనసాగుతున్నాడనే ఆరోపణలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విచారణకు ఆదేశించకపోవడం సర్వత్రా విమర్శలకు దారి తీస్తుంది. వెంటనే ప్రభుత్వం స్పందించి చర్యలు విచారణకు ఆదేశించి నిజాలను నిగ్గు తేల్చాలని దళిత సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు..

GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 16-05-2025 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# సరస్వతీ నది పుష్కర స్నానమాచరించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు


- సరస్వతీ దేవి ఏకశిలా విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం
- అనంతరం సరస్వతీ నవ రత్నమాల హారతి దర్శనం
- సరస్వతీ ఘాట్‌ను అధికారికంగా ప్రారంభించిన సీఎం

క్రైమ్ మిర్రర్ మహాదేవపూర్ ప్రతినిధి: తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో సరస్వతీ నది పుష్కరాలు గురువారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గోదావరి, ప్రాణహిత నదులతో పాటు అంతర్వాహినిగా ప్రవహించే సరస్వతీ నది కలిసే త్రివేణి సంగమం వద్ద ఈ పుష్కర వేడుకలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల

5లో

# ప్రమాదకరంగా మారుతున్న ఇంటర్నేట్ కేబుల్స్

**గండిపేట్(క్రైం మిర్రర్):** కుప్పలు తెప్పలుగా విద్యుత్ స్తంబాలకు ఇంటర్నెట్, కేబుల్ వైర్లు బిగించి వాటి నిర్వహణను పట్టించుకోకపోవడంతో అవి ప్రమాదభరితంగా మారుతున్నాయి. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని భాగ్యనగర్ కాలనీలో కేబుల్, టీవీ వైర్లు ప్రాణాంతకరంగా మారాయని కాలనీ కమిటీ సభ్యులు, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పి.ఎస్.గోపాలాచారి, కార్యదర్శి విశ్వనాథ సురేందర్‌లు తీవ్రంగా ఖండిస్తున్నారు. రోడ్ల పొంటి ఎక్కడ చూసినా ఇంటర్నెట్ కేబుల్ వైర్లు పడిపోయి పాదాచారులకు, వాహనాదారులకు గొంతుకు, కాళ్లకు చుట్టుకోని రోడ్లపై పడిపోయి ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. ఆక్ట్ ఫైబర్ కేబుల్స్, జియో కేబుల్స్ రకరకాల కేబుల్ వైర్లు పడి ఉన్నాయన్నారు. ఇంటర్నేట్ కేబుల్ వాళ్లను అడిగితే ఈ కేబుల్ మాది కాదు అని బుకాయించి చెబుతున్నారన్నారు. ఇంటర్నేట్ ఓనర్స్ నంబర్లు ఇవ్వమని అడితితే సరైన సమాధానం చెప్పకుండా దాట వేస్తున్నారన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి ఇంటర్నెట్ వైర్లని ఒక సింగల్ కేబుల్‌గా మార్చిప్రజలకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం ఇంటర్నెట్ వైర్ల గురించి చర్చించి తగిన నిర్ణయం తీసుకోని ప్రజలకు న్యాయం జరిగేట్లు చూడాలని కోరుతున్నారు.




# బొర్పాట్ల అరబిందో ఫార్మా పరిశ్రమపై విచారణ

- లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ క్షేత్ర స్థాయిలో పర్యటన
- పరిశ్రమ యజమానులకు నోటీసులు ఇచ్చామన్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్
- అరబిందో పరిశ్రమ బిల్డింగ్ లకు పర్మిషన్ ఇవ్వడం సరైంది కాదన్న గ్రామస్తులు
- పరిశ్రమ నుండి జడ్పి హై స్కూల్ ని కాపాడండి
- అరబిందో చేసిన ప్రభుత్వ కుంటల పై విచారణ జరిపించాలి
- అరబిందో కొత్త పరిశ్రమ అనుమతులను వెంటనే రద్దు చేయాలన్న గ్రామస్తులు

8లో



# పంటలు సాగు చేయొద్దనడం చట్ట వ్యతిరేకం

**యాచారం, :** ఫార్మాసిటీ భూ బాధిత రైతులకు పునరావాస చర్యలు చేపట్టకుండానే భూముల్లో వానాకాలం సీజన్ (2025) పంటలు సాగు చేయవద్దని సంబంధిత అధికారులు ఆదేశాలు ఇవ్వడంపై ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు, రైతులు మండిపడ్డారు. పునరావాస చర్యల్లో భాగంగా భూములు కోల్పోయిన రైతుల అన్ని డిమాండ్లను నెరవేర్చక పోగా కనీసం ప్లాట్లు ఇస్తామని చెప్పి ప్లాట్లు ఏవి కేటాయించకుండా అధికారులు పలుమార్లు ఇచ్చిన హామీని విస్మరిస్తూ కాలయాపన చేస్తున్నారని అన్నారు. ఇది ఇలా ఉండగా ఫార్మా గ్రామాల్లో వానాకాలం పంటలు వేయవద్దని నిబంధనలు పాటించకపోతే నేరం అవుతుందని కలెక్టర్ ఫోన్ ద్వారా మాత్రమే ఆదేశించారని ఆదేశాలు లిఖిత పూర్వకంగా ఉంటేనే చెల్లుబాటు అవుతుందని ఆదేశాలను విమర్శిస్తున్నారు. రైతుల్ని భయాందోళనకు గురిచేసి అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ఆర్డర్ ప్రతులు ఏవి చూపకుండా రైతుల భూములకు ఫెన్సింగ్ పనులు చేపట్టారన్నారు. మరోవైపు ఫార్మాసిటీ నాలుగు గ్రామాల్లో భూ సేకరణ ద్వారా భూమిని స్వాధీనం చేసుకోవద్దని హైకోర్టు నుండి స్టే ఉండగా కోర్టు ఆర్డర్ ను ధిక్కరిస్తూ ఫెన్సింగ్ వేయడం కోర్టును ధిక్కరించడమే అని విమర్శిస్తున్నారు. కోర్టు ఆదేశాలని దిక్కరిస్తూ మరోసారి రైతులని వానకాలం పంటలు సాగు చేయొద్దని ఆదేశించడం చట్ట వ్యతిరేకమని కోర్టు ధిక్కారమని అన్నారు. వ్యవసాయ అధికారులు



ఆదేశాలు ఇవ్వటం చట్ట వ్యతిరేకమని "మేము ఇచ్చిన ఆదేశాలని పాటించక పోతే అది నేరం అవుతుంది" అనటం హాస్యాస్పదమన్నారు. తప్పుడు ఆదేశాలు ఇవ్వడం మానుకోవాలని వాట్సాప్ గ్రూపులో ఇచ్చిన ఆదేశాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని క్రమంలో కోర్టు ధిక్కార నేరం కింద చట్టం చర్యలు చేపట్టనుందని అన్నారు.

# మెడికవర్ హాస్పిటల్స్ లో లీడర్షిప్ హెల్త్ కాన్ క్లేవ్

**ఘట్కేసర్, (క్రైమ్ మిర్రర్):** మెడికవర్ హాస్పిటల్స్, డిజిటల్ హెచ్ఎర్ లీడర్షిప్ అకాడమీ సంయుక్తంగా లీడర్షిప్ హెల్త్ కాన్ క్లేవ్ ను హైటెక్ సిటీలోని మెడికవర్ హాస్పిటల్ బ్లూ ప్లానెట్ ఆడిటోరియంలో గురువారం ఘనంగా నిర్వహించారు. 'హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్, సమ్మేళనం' అనే నేపథ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ హాస్పిటల్ ల వైద్య నిపుణులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని డైరెక్టర్ హెచ్ఎర్.గణేష్ సోమిశెట్టి నిర్వహించారు. మెడికవర్ హాస్పిటల్స్ మహేష్ డెగ్లూరాకర్, రాంచందర్ మద్దెల గ్లోబల్ డా.దామోదర్, డా.సయ్యద్ రేష్మా, వినీషా జైస్వాల్, ఏజీఎం కార్పొరేట్ రిలేషన్స్ శైలజ కోట తదితరులు ముఖ్య ప్రసంగించారు. వెనకబడిన కార్పొరేట్ ఆరోగ్య వ్యవస్థను మెరుగుపరచడమే లక్ష్యంగా జరిగిన ఈ కాంక్లేవ్ లో ట్రామా కేర్, స్ట్రోక్ రెస్పాన్స్, రోబోటిక్ సర్జరీలు, వెల్నెస్




స్ట్రాటజీలపై చర్చించారు. ఉద్యోగుల ఆరోగ్యాన్ని ప్రోత్సహించేలా సంస్థలు ముందుకు రావాలన్న పిలుపుతో ముగిసిన ఈ కార్యక్రమంలో తెలంగాణ మార్కెటింగ్ ప్రాంతీయ అధిపతి అభిరాం రెడ్డి కార్పొరేట్ భాగస్వామ్యాలపై మాట్లాడారు.

# బీయూ4 ఎలక్ట్రిక్ విద్యుత్ ద్విచక్ర వాహనాల షోరూమ్ ప్రారంభం

**సికింద్రాబాద్ /కంటోన్మెంట్ .(క్రైమ్ మిర్రర్):** గుజరాత్ కేంద్రంగా ఉన్న ఎలక్ట్రిక్ వెహికల్ సంస్థ ద్వారా మార్కెట్ లో అందుబాటులో వున్నా బీయూ4 ఎలక్ట్రిక్ విద్యుత్ ద్విచక్ర వాహనాల షోరూమ్ సికింద్రాబాద్‌లోని కారా?నా లో ప్రత్యేక డీలర్‌షిప్, అవుట్‌లెట్ గురువారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి బీయూ4 ఆటో ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ, చైర్మన్ ఉర్విష్ షా ముఖ్య అతిధిగా ఫల్గుణి షోరూం ను ప్రారంభించారు ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ.. వచ్చే ఆర్థిక సంవత్సరం నాటికి వందకు పైగా స్టోర్లను ప్రారంభించే లక్ష్యంతో ఉన్నామన్నారు. నెలకు ఐదు వేల యూనిట్ల విక్రయ లక్ష్యం తో ముందుకు పోతున్నామని అన్నారు . కేంద్ర ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిస్తుందని చెప్పారు. 2029-30 నాటికి 70 శాతం వరకు పెంచేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ అవుట్‌లెట్ దక్షిణాది విస్తరణలో కీలక మైలురాయి అన్నారు. ఈ ప్రాంతంలో వినియోగదారులకు ఉత్తమమైన అఫర్ లు కలదన్నారు. మా వాహనాలు పర్యావరణహితంగా ఉంటాయన్నారు. పెట్రోల్ వాహనాలు వాడుతున్న ప్రయాణికులు భవిష్యత్తులో పెద్ద సంఖ్యలో మా




వాహనాల వైపు ఆకర్షితులు అవుతారన్నారు. త్వరలో యూరాన్ మోటర్ బైక్‌ను మార్కెట్‌లోకి తీసుకురానున్నామన్నారు. ఈ వాహనాన్ని యాప్ ద్వారా మానిటర్ చేయవచ్చన్నారు. జియో-ఫెన్సింగ్ సౌకర్యం కూడా ఉందన్నారు. ప్రయాణ ఖర్చు కేవలం కిలోమీటరుకు 30 పైసలు మాత్రమేనన్నారు. వాహనాల కొనుగోలు దారులకు ఫైనాన్స్, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కలవన్నారు.



# సమ్మెను విజయవంతం చేయండి..!

## జిల్లా అధ్యక్షులు బూస జంగయ్య

**నందిగామ, (క్రైమ్ మిర్రర్):** ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను అన్ని రంగాల కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కార్మిక హక్కుల పోరాట సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బూస జంగయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడలు తీసుకొస్తుందని అన్నారు. కార్మికులు కర్షకులు ఉద్యమాలు చేసి ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకుంటే ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం అందుకు విరుద్ధంగా చట్టాలను తీసుకొచ్చిందని విమర్శించారు. స్త్రీ పురుషులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాన్ని 28 వేలకు పెంచాలని అన్నారు సార్వత్రిక సమ్మెను రాష్ట్ర అధ్యక్షులు సురుగు ప్రభాకర్ తో గోడపత్రిక విడుదల సమ్మెను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# పేద మహిళలకు చెక్కులను పంపిణీ చేసిన కోట నీలిమ

**సికింద్రాబాద్ /కంటోన్మెంట్ (క్రైమ్ మిర్రర్):** ఎఐసిసి మెంబర్, సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ కోట నీలిమ జన్మదిన వేడుకలు రాంగోపాల్ పేట్ డివిజన్ లో గురువారం ఘనంగా జరిగింది. సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు త్రికాల మనోజ్ కుమార్ ముదిరాజ్, డిసిసి కార్యదర్శి హేమంత్ సింగ్ ఠాగూర్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయినీ మహాకాళి ఆలయం వద్ద జరిగిన కార్యక్రమంలో సి డబ్ల్యూ సి మెంబర్ పవన్ ఖేరా తో కలిసి కోట నీలిమ హాజరయ్యారు. రాంగోపాల్ పేట్ డివిజన్ కు చెందిన నిరుపేద మహిళలకు 2 వేల రూపాయల చొప్పున 15 మంది కి చెక్కులను పంపిణీ చేశారు. అంతకు మందు ఉజ్జయిని మహాకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యక పూజలు నిర్వహించారు. అనంతరం వారికి వేద పండితులు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో గుత్తా మనోహర్ రెడ్డి...పవన్ ఖేరా, కోట నీలిమ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏంపి సునీల్, వనమాల అనిల్ కుమార్, పంచముఖి హనుమాన్ దేవాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రాజ్ కుమార్, యాసిన్, డివిజన్ మహిళ అధ్యక్షురాలు శీలం జయ శ్రీ, నాగరాజు, రఘు, శ్రీకాంత్ చారి, సురేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# న్యాయవాది పొన్నం వేణుమాదవ్ అకాల మృతికి సంతాపం

- యాదాద్రి భువనగిరి జిల్లా బార్ అసోసియేషన్



**భువనగిరి,మే 15(క్రైమ్ మిర్రర్):** న్యాయవాది పొన్నం వేణుమాధవ్ అకాల మృతికి యాదాద్రి భువనగిరి జిల్లా బార్ అసోసియేషన్ తరఫున సంతాపం ప్రకటిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని జిల్లా ప్రిన్సిపల్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి జయరాజు, డిఎల్ఎస్ కార్యదర్శి మాధవి లత, ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి ఉషారాణి, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొల్లెపల్లి కుమార్ తెలియజేశారు. గురువారం జిల్లా కోర్టు పరిధిలోని బార్ అసోసియేషన్ హాల్లో పొన్నం వేణుమాధవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా వేణుమాధవ్ న్యాయవాది వృత్తిలో ఉంటు అనేకమంది పేదలకు, వివిధ వర్గాల ప్రజలకు చట్టపరంగా న్యాయం కోసం చాలా పెద్ద ఎత్తున కృషి చేశాడని అన్నారు. జిల్లా కోర్టు ఆవరణలో అకస్మాత్తుగా కుప్పకూలి హార్ట్ ఎటాక్ తో మరణించడం చాలా బాధాకరం అన్నారు. ప్రభుత్వం న్యాయవాది మృతికి స్పందించి ఆ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు గోద వెంకటేశ్వర్లు, పాశం శ్రీదర్, బబ్బురి హరినాద్, ఎం.చంద్రశేఖర్ రెడ్డి, ఎస్. జంగారెడ్డి , చేగూరి ఐలయ్య , సిహెచ్. సిద్ధిరాములు , శారద , నాగేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండలో కంగారెత్తించిన కారు మబ్బుల 'పొగ"

- పరుగులు తీసిన జనం
- ఇండ్లల్లో కమ్ముకున్న పొగ
- ఊపిరాడక ఉక్కిరిబిక్కిరైనా జనం



**క్రైమ్ మిర్రర్, వలిగొండ:** వలిగొండ మండల కేంద్రంలోని అక్కాచెల్లెళ్ళ చెరువు ప్రక్కనగల సాయిబాబా దేవాలయం సమీపంలో గురువారం ఉదయం వలిగొండలో ఒక్కసారిగా కమ్ముకున్న దట్టమైన నల్లని పొగ జనాన్ని కంగారెత్తించింది. రోడ్డు ప్రక్కన గల చెట్లల్లో నెలకొన్న మంట అదే ప్రాంతంలో కొన్ని నెలలు క్రితం ఫినాయిల్ ట్యాంకర్ బోల్తాపడడంతో ఎండిపోయిన ఫినాయిల్ కు అంటుకోవడంతో ఒక్కసారిగా దట్టమైన నల్లటి పొగ వలిగొండ పట్టణాన్ని కమ్మేసింది. దీంతో సమీపంలోని ఇండ్లల్లో పొగ కమ్ముకోవడంతో జనం ఊపిరాలక ఉక్కిరిబిక్కిరి అయ్యారు. దీంతో ఏం జరుగుతుందోనని జనం ఇండ్ల నుండి బయటకు, బిల్డింగుల పైకి పరుగులు తీశారు. అయితే ఎటువంటి ప్రమాదం లేదని తెలిసి జనం ఊపిరి పీల్చుకున్నారు. ఎండిపోయిన ఫినాయిల్ కు మంట అంటుకోవడంతో భారీగా అగ్ని కీలలు దట్టమైన పొగతో ఎగిసిపడడం భయబ్రాంతులకు గురి చేసింది. కాగా విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ ఐ యుగంధర్ గౌడ్ సంఘటన స్థలానికి తమ సిబ్బందిని పంపించి ఎటువంటి ప్రమాదం జరగకుండా జాగ్రత్తలు చేపట్టడం జరిగింది.

# దేశవ్యాప్తగా ఈనెల 20న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి...!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** ఏఐటి యు సి జిల్లా ఉపాధ్యక్షుడు ఇరుగురాల భూమేశ్వర్ కార్మిక వర్గ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం పెగడపల్లి మండల కేంద్రంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వాల్పోస్టర్ విడుదల చేశారు అనంతరం అనంతరం ఇరుగురాల భూమేశ్వర్ మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్వాతంత్రం కు ముందు సాధించుకున్న 44 చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా గా విభజించి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలు మారుస్తూ కేంద్ర ప్రభుత్వం కార్మిక ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని ప్రజల జీవనోపాధిపై దాడి చేస్తుందని అన్నారు ఐదు సంవత్సరాలకు ఒకసారి కనీస వేతనాలు చట్టాలను మారుస్తూ కనీస వేతన జీవోను మారుస్తూ పెంపుదల చేయాల్సింది పోగ ఎనిమిది గంటల పని దినాలకు బదులుగా 12 గంటల విధానాన్ని తీసుకొస్తున్నారని అన్నారు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేకంగా కార్పొరేట్ శక్తులకు అనుకూల విధానాలను అవలంబిస్తుందని అన్నారు కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని ఎన్నికలకు ముందు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈపీఎఫ్ పథకం కింద రిటైర్ అయిన కార్మికులకు కనీసం పెన్షన్ 9000 ఇవ్వాలని అన్నారు కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 12 సార్లు జాతీయ సంఘాలు సమ్మె చేయడం జరిగింది అన్నారు అయినా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉంది అన్నారు కేంద్రంలో ఉన్నటువంటి జాతీయ సంఘాలు ఏఐటీయూసీ సిఐటియు హెచ్ఎంఎస్ ఐఎఫ్టియు బి ఆర్ టి యు సంఘాలు ఉమ్మడిగా సమ్మెకు పిలుపునిచ్చాయి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంఘాలు ఫెడరేషన్లు అసోసియేషన్లు జాతీయ సమ్మెలో పాల్గొంటున్న అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు శనిగారపు ప్రవీణ్ మండల కన్వీనర్ రాచర్ల సురేష్ సిగిరి రాజ్ కుమార్ ఆత్మకూరి రాజేష్ బొమ్మనశంకర్ కల్లేపల్లి సుధాకర్ తడగొండ అంజి రావుట్ల స్వామి కుంటల రాజయ్య వడ్లూరి రవి బండపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు





# పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాటర్ ఫిల్టర్ ప్రారంభించిన డిసిసిబి మాజీ చైర్మన్, గొంగిడి మహేందర్ రెడ్డి

**యాదగిరిగుట్ట,మే 15(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం లోని రామాజీపేట అహ్మద్ నగర్ లో పిఏసిఎస్ చైర్మన్ ఇమ్మడి రామ్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్ ను ప్రారంభించిన డిసిసిబి మాజీ చైర్మన్, మాజీ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేరుకొండ రాజు ను బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన డిసిసిబి మాజీ చైర్మన్, మాజీ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి .. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు కర్రె వెంకయ్య, మాజీ జడ్పీటీసీ తోటకూర అనురాధ బీరయ్య, మాజీ సర్పంచ్ మొగిలిపాక తిరుమల రమేష్, మాజీ సర్పంచ్ ఏలూరి బాలనర్సయ్య, గ్రామశాఖ అధ్యక్షులు, ఆరె స్వామి గౌడ్, యాట పరుషరాములు, గడ్డం దేవేందర్, శ్రీలత సత్తయ్య, సుదర్శన్, ముత్యాలు, బాబు, నర్సింహులు, ఎల్లయ్య, బిక్షపతి, నర్సయ్య, మండల నాయకులు, యూత్ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు..

# సుజనా ఫిల్లింగ్ స్టేషన్ లో వినియోగదారులకు మజ్జిగ పంపిణీ

**క్రైమ్ మిర్రర్, వలిగొండ:** వలిగొండ మండల కేంద్రంలోని సృజన ఫిల్లింగ్ స్టేషన్ హెచ్ పి పెట్రోల్ బంక్ లో గురువారం పెట్రోల్, డీజిల్ వినియోగదారులకు వేసవిని దృష్టిలో పెట్టుకొని ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఎండలు తీవ్రంగా ఉండడంతో వినియోగదారులకు తమకు తోచిన విధంగా సహాయం చేయాలని ఉద్దేశంతో మజ్జిగను పంపిణీ చేయడం జరిగిందని నిర్వాహకుడు గౌరిశెట్టి రంజిత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెట్రోల్ బంకు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.





## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

**క్రైమ్ మిర్రర్, వలిగొండ:** వలిగొండ మండలంలోని సుంకిశాల గ్రామానికి చెందిన ఏనుగు శంకర్ రెడ్డి కి 24 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గురువారం సుంకిశాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు చెరుకు శివయ్య గౌడ్, మత్స్యగిరి గుట్ట డైరెక్టర్ ఈతాప రాములు, గ్రామ శాఖ అధ్యక్షులు పోలేపల్లి వీరస్వామి, మాజీ సర్పంచ్ మొగిలిపాక నరసింహ, వింజమూరు రమేష్, బాలకృష్ణ, బాల నరసింహ, సత్యనారాయణ గౌడ్, మల్లేష్ గౌడ్, జమ్మయ్య, ముత్యాలు, వెంకటేశం, జంగయ్య, ఈర్లపల్లి రాములు, దేశపాక సుదర్శన్, డాక్టర్ నరేష్, ఈర్లపల్లి మధు , పుల్లయ్య, శంకరయ్య, రామకృష్ణ, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## గుండాల బిజెపి మండల అధ్యక్షుడిగా పింగిలి విజయరెడ్డి నియామకం...

**గుండాల క్రైమ్ మిర్రర్:యాదాద్రి భువనగిరి జిల్లా:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల నూతన బిజెపి మండల అధ్యక్షుడిగా పింగిలి విజయరెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు పింగిలి విజయరెడ్డి మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో గుండాల మండలంలో పార్టీ మరింత బలపడుతుందని అన్నారు. మండల నాయకులు పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. నా నియమానికి సహకరించిన పెద్దలు రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్, ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి పాదాల శ్రీనివాస్, చెరిగి శ్రీనివాస్ కన్వీనర్ మండల ఇంచార్జీ గుజ్జే సోమనర్సయ్య మండల బిజెపి నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## సమ్మర్ క్యాంపును ప్రారంభించిన మండల విద్యాధికారి మన్నె అగ్గి రాములు

**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు వేసవి సెలవుల్లో సమయాన్ని వృధా చేయకుండా ఉండేందుకు ప్రభుత్వము ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంపు ను మండల విద్యాధికారి అగ్గి రాములు ప్రారంభించారు. అనంతరం ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు గొడుగు బాలరాజు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మండల విద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థులలో మేధాశక్తి, ఏకాగ్రత నైపుణ్యాలను పెంపొందించడానికి సమ్మర్ క్యాంపులు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ సమ్మర్ క్యాంపులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు, చెస్, క్యారమ్ లపై అవగాహన కల్పించారు అనంతరం విద్యార్థులకు స్నాక్స్ అందించారు. ఈ కార్యక్రమంలో ఏ ఏ పీ సి చైర్మన్ అన్నెపర్తి మమత, పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు కూరెళ్ళ రవి, కాంప్లెక్స్ సిఆర్పి దేవన బోయిన లింగయ్య, పి టి ఐ, నర్సమ్మ, ట్యూటర్ మచ్చ కల్పన, శ్రీమన్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.







## టీయూడబ్ల్యూజే (హెచ్ 143)

**నూతన కార్యవర్గం సభ్యులకు సన్మానం**




**చిట్యాల క్రైమ్ మిర్రర్:** టీయూడబ్ల్యూజే (హెచ్ 143) చిట్యాల మండల పుట్టిస్తాయి కమిటీనీ నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు కారంపూరి మధు, ప్రధాన కార్యదర్శి వాసా రామ్మోహన్, కోశాధికారి చెన్నోజు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు బొడిగే విజయ్ కుమార్ లు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బుస్సా శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులు మూడ వేణు, చిర్రబోయిన మల్లేష్,నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్ము గిరి ల ఆధ్వర్యంలోదపూర్తిస్థాయి కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కార్యనిర్వాహణ కార్యదర్శి గా గుండ్లపల్లి వెంకన్న, కార్యదర్శులుగా అంతటి శ్రీనివాస్, బండ నవీన్,సహాయ కార్యదర్శిగా కంచుకొమ్ముల అనిల్, సాంస్కృతిక కార్యదర్శి గా మూడ వెంకటాద్రి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు జిట్టా నరేష్, కొల్లోజు శ్రీకాంత్, కొమిడాల మహేందర్ రెడ్డి, దేశగోని సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఖర్చు

**విద్యుత్ ఏఈ నిరంజన్ దాస్**



**మద్దూర్ మే 15:-** నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని దమ్మగ్నాపూర్, దోరేపల్లి, పల్లెర్ల గ్రామాలలో శుక్రవారం రోజు ఉదయం 11 గంటల నుంచి 5 గంటల వరకు మద్దూర్ 33 కెవి సబ్ స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించాలని మద్దూర్ ఏఈ నిరంజన్ దాస్ ఒక ప్రకటన తెలిపారు. వైర్లకు చెట్టుకొమ్మలు కొన్ని అటంకాలు కలిగిస్తున్నందువలన వాటిని తొలగిస్తున్నట్లు ఏ ఈ తెలిపారు ప్రతి ఒక్కరూ విద్యుత్ అధికారులకు సహకరించాలని ఆయన వినియోగదారులను కోరారు.

## గుండెపోటుతో యువకుడు మృతి

**కన్నీరు మున్నీరవుతున్న కుటుంబ సభ్యులు**

**గ్రామంలో అలుముకున్న విషాదఛాయలు**



**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** గుండెపోటుతో ఓ యువకుడు మృతి చెందిన ఘటన మండలంలో సూరారం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. సూరారం గ్రామానికి చెందిన పడాక లక్ష్మణ్ (40) గురువారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడు. లక్ష్మణ్ కు గురువారం వేకువ జామున గుండెలో నొప్పి రావడంతో మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రయత్నం చేశారు, కానీ మార్గం మధ్యలోనే లక్ష్మణ్ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. లక్ష్మణ్ ఆకస్మిత మృతితో సూరారం గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. కొడుకు మృతి చెందాడన్న విషయం తెలుసుకున్న తల్లి దండ్రులు ఒక్కసారిగా కుప్పకూలారు. పేద కుటుంబం కావడం, తల్లిదండ్రులు కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తు జీవనం సాగిస్తున్నారు. తల్లిదండ్రులకు అండగా ఉండాల్సిన కొడుకు మృతి చెందడంతో వారు బోరున విలపిస్తుండడంతో గ్రామస్థులు వేదనకు గురయ్యారు. లక్ష్మణ్ అందరితోనూ కలివిడిగా ఉండే వాడని, అకాల మరణం చెందడంతో గ్రామస్థులు విచారం వ్యక్తంచేస్తున్నారు. మృతి చెందిన లక్ష్మణ్ కు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు వృత్తిరీత్యా వ్యవసాయం చేసుకుని లక్ష్మణ్ ఆకస్మిక మరణంతో కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతి లోనయ్యారు.

## టాస్క్ ఫోర్స్ పోలీసుల పై దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు: మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్



**మద్దూర్ మే 15:-** మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో లింగాల్ చెడు వాగునుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ను కొత్తపల్లి శివారులో ఆపి తనిఖీ చేయగా టిప్పర్ డ్రైవర్ ఎండి షరీఫ్ ఆపకుండా ముందుకు వెళ్ళి టిప్పర్ను రోడ్డు ప్రక్కల దించి ఇసుకను అన్లోడ్ చేస్తుండగా టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకొనగా టిప్పర్ ఓనర్ %వీణ% మహబూబ్ బాషా, కొడుకు ఖాదర్ లు వెంటనే వచ్చి టాస్క్ ఫోర్స్ పోలీసులను ముగ్గురు బూతు మాటలు తిడుతూ దాడి చేయగా టాస్కోర్స్ పోలీసులు లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వగా టిప్పర్ ను వారి ముగ్గురిని పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి విధి నిర్వహణ ఉన్న పోలీస్ ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగించి మరియు దాడి చేసిన ముగ్గురు వ్యక్తుల పైన కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.



## లైన్స్ క్లబ్ సహస్ర ఆధ్వర్యంలో బిపి, షుగర్ టెస్ట్ ల క్యాంపు నిర్వహణ...

- సహస్ర లైన్స్ క్లబ్ అన్ని సేవా కార్యక్రమాలలో ముందు ఉంటుంది...
- సహస్ర లైన్స్ క్లబ్ అధ్యక్షురాలు శివ పార్వతి...

**దేవరకొండ టౌన్ మే 15 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** లైన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర దేవరకొండ ఆధ్వర్యంలో గురువారం రోజు ఉదయం దేవరకొండ పట్టణంలోని స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో ప్రజలకు ఎం జె ఎఫ్ సతీష్ కుమార్ కోడే దాతృత్వంతో వెయిట్ బీపీ మరియు షుగర్ టెస్ట్ లు నిర్వహించడం జరిగినది దాదాపు 50 మంది పేషెంట్లకు గురువారం రోజు ఉచితంగా క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సహస్ర లైన్స్ క్లబ్ అధ్యక్షురాలు శివ పార్వతి మాట్లాడుతూ.. సహస్ర లైన్స్ క్లబ్ అన్ని కార్యక్రమాలకు ముందుంటుందని పేదవారికి సహాయం చేయడంలో, అలాగే అన్ని రకాల సేవా కార్యక్రమాలను చేస్తూ అందరి ఆదరాభిమానాలను పొందుతున్నామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో సహస్ర అధ్యక్షురాలు శివపార్వతి చార్టెడ్ ప్రెసిడెంట్ పున్న శైలజ డిసి చెరుపల్లి జయలక్ష్మి డిసి చెరుపల్లి ఎల్లయ్య ఆక్యుపంచర్ డాక్టర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక క్వారీల నిర్వహణకు ఏకగ్రీవ ఆమోదం

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** మండలంలోని రమణక్క పేట, గొల్లగూడెం ఇసుక క్వారీల నిర్వహణకు పీసా గ్రామ సభను గురువారం రమణక్కపేట గ్రామంలో పంచాయతీ ప్రత్యేక అధికారి చందా భద్రయ్య,పంచాయతీ కార్యదర్శి కోరం రాజు ఆధ్వర్యంలో ఎంపీడీఓ బద్రు నాయక్ అధ్యక్షతన నిర్వహించారు.గ్రామంలో మొత్తం106 గిరిజన ఓటర్లు ఉండగా పిసా గ్రామ సభకు 88 మంది గిరిజన ఓటర్లు హాజరై రమణక్కపేట,గొల్ల గూడెం ఇసుక క్వారీల నిర్వహణ బాధ్యతలను రిజిస్టర్ సోసైటీ కొమరం భీమ్ ఎస్టీ ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్టు సహకార సంఘం లిమిటెడ్ కు క్వారీ నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తూ చేతులు ఎత్తి వారి యొక్క మద్దతును ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.ఈ పిసా గ్రామ సభలో పిసా మొబిలైజర్ పోలేబోయిన యస్వంత్,పిసా కార్యదర్శి గొంది ప్రసాద్,పిసా ఉపా ధ్యక్షుడు సముద్రపు నాగరాజు,పిసా కమిటీ సభ్యులు మరియు సొసైటీ సభ్యులు,గిరిజన మహిళలు పాల్గొన్నారు.



## సరస్వతీ నది పుష్కర స్నానమాచరించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు



శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుష్కరాల్లో పాల్గొన్నారు. గురువారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తదితరులు పవిత్ర త్రివేణి సంగమంలో పుష్కర స్నానం ఆచరించారు. అనంతరం నదీమతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, హారతి సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నూతనంగా ప్రతిష్టించిన 10 అడుగుల సరస్వతీదేవి విగ్రహాన్ని, భక్తుల సౌకర్యార్థం నిర్మించిన 86 గదుల నూతన వసతి సముదాయాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం, బృహస్పతి (గురువు) మిథున రాశిలోకి ప్రవేశించడంతో సరస్వతీ నదికి పుష్కరాలు వస్తాయి. బుధవారం రాత్రి 10.35 గంటలకు బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించి పుష్కర కాలం ఆరంభమైనప్పటికీ, కాళేశ్వరం ఆలయ అర్చకుల సూచన మేరకు గురువారం సూర్యోదయం నుంచి భక్తులు పుష్కర స్నానాలు ఆచరించడం మొదలుపెట్టారు. గురువారం వేకువజామున 5.44 గంటలకు శ్రీగురు మదనానంద సరస్వతి పీఠాధిపతి మాధవానంద సరస్వతి సరస్వతి ఘాట్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పుష్కరాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ పుష్కరాలు ఈ నెల 26వ తేదీ వరకు కొనసాగుతాయి. పుష్కరాల సందర్భంగా ప్రతిరోజూ సాయంత్రం 6.45 గంటల నుంచి 7.35 గంటల వరకు సరస్వతి ఘాట్ వద్ద సరస్వతి నవరత్న మాల హారతి కార్యక్రమం నిర్వహిస్తారు. దీంతో పాటు వివిధ కళా, సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేశారు. భక్తుల వసతి కోసం రుసుము చెల్లించి బస చేసేందుకు వీలుగా తాత్కాలిక టెంట్ సిటీని కూడా నిర్మించారు.దపుష్కరాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.35 కోట్లు కేటాయించింది. ఈ నిధులతో భక్తులకు తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్య నిర్వహణ, స్నానఘట్టాల నిర్మాణం, రహదారుల మరమ్మతులు, వాహనాల పార్కింగ్ వంటి విస్తృతమైన ఏర్పాట్లు చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి కాళేశ్వరానికి ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసులను నడుపుతోంది. పుష్కరాల సమయంలో ప్రతిరోజూ సగటున లక్షన్నర మంది భక్తులు వస్తారని దేవాదాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు

## బస్సు సర్వీస్ ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే





- నైట్ హాల్ట్ బస్సు సర్వీసు ప్రారంభం
- దిల్ షుక్ నగర్ టు వేలిమినేడు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** వెలిమినేడు ప్రజల సౌకర్యార్థం దిల్ సుక్ నగర్ నుండి వెలిమినేడు గ్రామానికి నైట్ హాల్ట్ బస్సు సర్వీసును ప్రారంభించడం జరిగిందని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. గురువారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి బస్సు సర్వీసును ప్రారంభించిన ఎంపీ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఆర్టీసీ ప్రయాణంలో మహిళలకు ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించిందని అలాగే గ్రామీణ ప్రజల సౌకర్యార్థం బస్సు సర్వీస్ను ప్రారంభించడం జరుగుతుందని. గ్రామాలలో మౌలిక వసతులు కల్పించి మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆర్టీసీ బస్సు సేవలను గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతకుముందు ఎంపీ ఎమ్మెల్యేకు పంచాయతి సెక్రటరీ తాటికొండ లింగస్వామి శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు. అనంతరం ఎంపీ ఎమ్మెల్యే పలువురు నాయకులు బస్సులో టికెట్ తీసుకుని గ్రామంలో జాతీయ రహదారి వరకు ప్రయాణం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో జి కృష్ణ నాయక్, ఎంపీడీవో ఎస్వీ జయలక్ష్మి, ఆర్టీసీ డిఎం సుమతి, ఆర్టీసీ సీఐ పావని, వెలిమినేడు పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘు మారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కాటం వెంకటేశం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ,జిల్లా కాంగ్రెస్ నాయకులు అంతటి పారిజాత నరసింహ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య,వెలిమినేడు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, పంచాయతీ సెక్రెటరీ తాటికొండ లింగస్వామి, నాయకులు కొంపెల్లి వెంకటరెడ్డి, ఆరూరి శ్రీశైలం ప్రజాపతి,చీమల వీరేశం, దేశపోయిన మల్లమ్మ, కాటం సత్తయ్య, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాతి కిరణ్, ఏనుగు సుధాకర్ రెడ్డి,అంశాల సత్తయ్య, టేకుల అంజిరెడ్డి, అంశాల శ్రవణ్, బైకాని స్వామి, వెలిమినేడు ఆర్టీసీ అసోసియేషన్ బృందం సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి సాంప్రదాయాలను సంప్రదాయాలను మంటగలుతున్న కాంగ్రెస్

- వీర వనితలు పుట్టిన నేలపై తెలంగాణ ఆడబిడ్డలకు ఘోర అవమానం
- మాజీ జెడ్పిటిసి దాప్యా డాక్టర్ విజితా రెడ్డి



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను కాంగ్రెస్ ప్రభుత్వం మంటగల్పుతోందని వెల్దండ మండల మాజీ జెడ్పిటిసి ధ్యాప విజితా రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ గడ్డపై రుద్రమదేవి, సమ్మక్క సారాలక్క లాంటి వీర వనితలు పుట్టిన నేలపై తెలంగాణ ఆడబిడ్డలకు ఘోర అవమానం జరిగిందని ఆమె వాపోయారు. అందాల పోటీలకు వచ్చిన యువతుల కాళ్లను వరంగల్ మహిళలతో కడిపించడం పట్ల విజితా రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.. యావత్ మహిళ లోకానికి ఈ ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని ఈ సందర్భంగా ఆమె డిమాండ్ చేశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని, తమ కాళ్ళ మీద తాము నిలబడేలా చేసి మహిళల ఆత్మ గౌరవాన్ని పెంచుతామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం విదేశీయుల కాళ్ళు కడిగించటం ద్వారా సమాజనికి ఏ సంకేతాలు ఇస్తున్నారని ప్రశ్నించారు. ఒకవైపు రాష్ట్రంలోని మహిళలు తాగునీటి కోసం కిలోమీటర్ల దూరం నడుస్తుంటే, మరోవైపు విదేశీ అందగత్తెలకు తమ కాళ్లు కడిగి, టవల్‌తో తుడిపించడం దుర్మార్గమైన చర్యగా విజితారెడ్డి అభివర్ణించారు..గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మిషన్ భగీరథతో మహిళల నీటి కష్టాలు తీరిస్తే, నేడు బిందెలా కష్టాలు తెచ్చి పాత రోజులు తెచ్చిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుందని ఎద్దేవా చేశారు.

## మైలార్‌దేవ్‌పల్లి పీహెచ్‌సీలో సి-వై టీబీ పరీక్షలు ప్రారంభం



**గండిపేట్(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి అర్బన్ ప్రై మరీ హెల్త్ సెంటర్‌లో సి%-%వై టీబీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా డిస్ట్రిక్ట్ టీబీ ఆఫీసర్ డాక్టర్ పాపారావు, డాక్టర్ చేతన్ చంద్రకళ, కోఆర్డినేటగర్ రోజారాణి, టీబీ సూపర్‌వైజర్ నరేష్‌కుమార్, రహీంలు ముఖ్య అతిథిగా హజరై ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లా డిస్ట్రిక్ట్ టీబీ ఆఫీసర్ డాక్టర్ పాపారావు మాట్లాడుతూ జిల్లాలో టీబీ వ్యాధి ఉందా లేదా అనేది ముందుగానే గుర్తించేందుకు సి%-%వై టీబీ లాటి కొత్త సాంకేతికత ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యంగా రాజేంద్రనగర్ టీబీ యూనిట్‌గా ఈ సేవలు ప్రారంభించడం ద్వారా ప్రజలకు మరింత ముందుగానే చికిత్స అందించవచ్చునన్నారు. టీబీ మందులు వాడినవారు, డయాబెటిస్ ఉన్నవారు, బీడీ, సిగరేట్లు తాగే వారు వంటి అధిక ప్రమాదానికి గురైన వారు సి%-%వై టీబీ ద్వారా టెస్ట్ చేయించుకోని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## సరస్వతి పుష్కరాల్లో సీఎం రేవంత్ రెడ్డికి నిరసన సెగ.. కాంగ్రెస్ ఎంపీ అనుచరులే

**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** కాళేశ్వరం పర్యటనలో గందరగోళం నెలకొంది. ప్లకార్డులతో కాంగ్రెస్ ఎంపీ గడ్డం వంశీ అనుచరులు నిరసన చేపట్టారు. దేవాదాయ శాఖ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు లలో ఎంపీ ఫోటో లేదని సుమారు 40 మంది ఎంపీ అనుచర వర్గం సీఎం ముందు నిరసన తెలిపినందుకు సన్నద్ధమయ్యారు వారిని అరెస్టు చేసి కాళేశ్వరం పోలీస్ స్టేషన్ కు తరలించారు.



## వీర వనితలు పుట్టిన నేలపై తెలంగాణ ఆడబిడ్డలకు ఘోర అవమానం : ఎమ్మెల్యే సబిత

**హైదరాబాద్ :** రుద్రమదేవి, సమ్మక్క సారాలక్క లాంటి వీర వనితలు పుట్టిన నేలపై తెలంగాణ ఆడబిడ్డలకు ఘోర అవమానం జరిగిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అందాల పోటీలకు వచ్చిన యువతుల కాళ్లను వరంగల్ మహిళలతో రాష్ట్ర ప్రభుత్వం కడిగించిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంపై సబితా ఇంద్రారెడ్డి సీరియస్‌గా స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఆడబిడ్డల పరువు తీసింది.తెలంగాణ రాష్ట్రమే కాదు, భారత దేశ మహిళల పరువును ప్రపంచం ముందు తీసిన సంఘటన ఇది. వీర వీరవనితలు రాణి రుద్రమదేవి, సమ్మక్క %-% సారలమ్మలు పుట్టిన నేలపైనే ఈ ఘోర అవమానం జరగడం చాలా బాధాకరం. తెలంగాణ ఆడబిడ్డలతో మిస్ వరల్డ్ పోటీదారుల కాళ్లు కడిగించడం, తుడిపించడం దుర్మార్గమైన,అవమానకరమైన,అత్యంత హీనమైన చర్య..యావత్ మహిళ లోకానికి ఈ ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలి అని సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని, తమ కాళ్ళ మీద తాము నిలబడేలా చేసి మహిళల ఆత్మ గౌరవాన్ని పెంచుతామని గొప్పగా చెప్పే ప్రభుత్వం విదేశీయుల కాళ్ళు కడిగించటం ద్వారా ఏ సంకేతాలు ఇస్తున్నారు. ఒకవైపు రాష్ట్రంలోని మహిళలు తాగునీటి కోసం కిలోమీటర్ల దూరం నడుస్తుంటే, మరోవైపు విదేశీ అందగత్తెలకు తమ కాళ్లు కడిగి, టవల్‌తో తుడిపించడం దేనికి సంకేతం ఇస్తుంది అని ఆమె ప్రశ్నించారు. గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మిషన్ భగీరథతో మహిళల నీటి కష్టాలు తీరిస్తే, నేడు బిందెలా కష్టాలు తెచ్చి పాత రోజులు తెచ్చిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుంది. కానీ ఆడబిడ్డల గౌరవాన్ని తగ్గించిన ఏ ఒక్కరు కూడా బాగుపడినట్టు చరిత్రలో లేదు. అదేవిధంగా మహిళల ఉసురు తగిలి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా పతనం అవ్వటం ఖాయం అని ఎమ్మెల్యే సబిత హెచ్చరించారు.





## ఎంపీ ఎమ్మెల్యేకు వినతి

- యాదవ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** గొర్రె కాపరుల సమస్యను పరిష్కరించాలని కోరుతూ యాదవ విద్యావంతుల వేదిక చిట్యాల మండల అధ్యక్షులు సాగర్ల నరేష్ ఆధ్వర్యంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం లకి వినతిపత్రం అందజేయడం జరిగింది.రోడ్డు రైలు కట్ట దాటితే తప్ప జీవనాధారం లేనటువంటి పరిస్థితి ఇప్పుడు రైలు కట్ట దాటకుండా కట్టకు ఫెన్సింగ్ చేయడం జరుగుతున్నది. జీవాలు మేతకు పోవాలి అంటే వట్టిమర్తి చెరువుకు వచ్చే వరద కాలువ ( కరిడే కాలువ ) లో ఉన్న కంప చెట్లను తొలగించి గొర్రెలు రాకపోకలకు వీలుగా ఉండే విధంగా చూడాలని ఎమ్మెల్యేని కోరడంతో సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కరిస్తానని చెప్పి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదవ విద్యావంతుల వేదిక మండల అధ్యక్షుడు సాగర్ల నరేష్ యాదవ్, జాల యాదగిరి యాదవ్, జాల రవి యాదవ్, జాల అంజయ్య యాదవ్,మేడ బోయిన చంద్ర యాదవ్, సాగర్ల యాదయ్య యాదవ్, దామ నరసింహ యాదవ్, జాల ఎట్టయ్య యాదవ్, రేముడాల ముత్యాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులను పరిశీలించిన కమీషనర్ శరత్‌చంద్ర

**గండిపేట్(క్రైం మిర్రర్):** పారిశుధ్య పనులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూస్తున్నామని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర సూచించారు. గురువారం ఉదయం 6 గంటలకు బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 5వ డివిజన్‌లోని భాగ్యనగర్ కాలనీలో పార్క్, 6వ డివిజన్‌లోని సి%-%బ్లాక్, సన్‌సిటీలో మార్కెట్ ఏరియా, 20వ డివిజన్‌లోని కాళీమందిర్ ప్రధాన రహదారిపై స్వీపింగ్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎల్/సీ ఎస్ఐ జి.వెంకట్‌రెడ్డి, శానిటరీ జవాన్లు లక్ష్మీనారాయణ, సాంసన్, కృష్ణ, రాము తదితరులు పాల్గొన్నారు.





# నారీమల్ల రాజు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన మాల మహానాడు రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏకుల రాజారావు

దేవరకొండ టౌన్ మే 15 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి... దేవరకొండ నియోజకవర్గం గుండ్లపల్లి మండలం కందుకూర్ గ్రామానికి చెందిన నారీమల్ల రాజు ఇటీవల మరణించారు గురువారం నారీమల్ల రాజు దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన మాల మహానాడు రాష్ట్ర నాయకులు బహుజన మేధావి డాక్టర్ ఏకుల రాజారావు, మాల మహానాడు దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు బోయిని చంద్రమౌళి నారీమల్ల రాజు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మన ధైర్యాన్ని కల్పించారు ఈ కార్యక్రమంలో మలమహానాడు డివిజన్ ప్రధాన కార్యదర్శి మేడ సైదులు, మాల మహానాడు దేవరకొండ మండల అధ్యక్షులు బత్తుల దినాకర్, నూనె వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి ఆంజనేయులు, మాల మహానాడు కందుకూరు గ్రామ శాఖ అధ్యక్షులు నారిమల్ల శ్రీను, నారీమల్ల భాస్కర్, బయ్య నాగయ్య, శ్రీను , కాశయ్య,, మేకల చెన్నకేశవులు, కందుకూరు గ్రామ మాల మహానాడు నాయకులు తదితరులు పాల్గొన్నారు..



# నవయువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో కంప్యూటర్ సమ్మర్ క్యాంప్



గండిపేట(క్రైం మిర్రర్): రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లోని భావన ఋషి కాలనీలోని శ్రీ మార్కండేయ పద్మశాలి ట్రస్ట్ భవనంలో నవ యువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కంప్యూటర్ సమ్మర్ క్యాంపు విద్యార్థులలో సాంకేతిక నైపుణ్యాలపై ఆసక్తిని పెంచుతుందన్నారు. ప్రాజెక్టర్ ఆధారిత క్లాసులతో, విజువల్ ప్రజెంటేషన్‌ల సహాయంతో విద్యార్థులకు కంప్యూటర్ బేసిక్ నుంచి మధ్యస్థ స్థాయి వరకు శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి మాట్లాడుతూ పూర్తిగా సమర్థులైన శిక్షక బృందంతో విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ అందిస్తున్నామన్నారు. పిల్లల ప్రతిభను వెలికి తీసేందుకు వీరి సేవలు ఎంతో మేలుకొలుపుగా ఉన్నాయన్నారు. విద్యార్థులు టీచర్ల బోధన పద్ధతులపై సంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రతి రోజు ఉత్సాహంగా తరగతులకు హాజరవుతున్నారని, తల్లిదండ్రులు కూడా మంచి అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోంత్యాల శ్రీనివాస్, రాజ్యలక్ష్మీ, అడికే శ్రావణి, అశ్విత, ఐశ్వర్య, అంకం భార్గవి, కూడికల ఋషికేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రీ లాంచ్ అయిన హైదరాబాద్ రీజనల్ బిజ్ నెట్వర్క్ మణికొండ బిజినెస్ చాప్టర్

గండిపేట(క్రైం మిర్రర్): హైదరాబాద్ రీజన్ బిజ్ నెట్వర్క్ మణికొండ బిజినెస్ చాప్టర్ అన్నీ రకాల వ్యాపారవేత్తలను ఒక్క చోట చేర్చి వారందించే సేవలను విస్తృతపరచడమే లక్ష్యంగా ఛాప్టర్ ప్రీ లాంచింగ్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ వ్యాపారవేత్త మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి హాజరైయ్యారు. వివిధ రకాల వ్యాపారాలు, సేవలు అందించే వారందరూ ఒక చోట చేరడం సంతోషించదగ్గ పరిణామం అని ఆయన అన్నారు. బిజ్ నెట్వర్క్ ద్వారా పరిచయాలు పెరిగి వ్యాపారాభివృద్ధి జరగడంతో పాటు ఉత్తమమైన సేవలు స్థానిక ప్రజలకు అందుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నెట్‌వర్క్ భారతదేశంతో పాటు అమెరికాలో విశేష ప్రజాధరణ పొందిందని, రాబోయే రోజుల్లో మరింతంగా విస్తరించే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సీఈవో డి.నారాయణ స్వామి, ఆపరేషన్ డైరెక్టర్ సుధాకర్, మణికొండ చాప్టర్ ఫ్రాంచూజీ వెంకట్‌రెడ్డి, మణికొండ ప్రెసిడెంట్ అశోక్‌బాబు, వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీరెడ్డి, సెక్రటరీ సంతోష్‌రెడ్డి, ట్రెజరర్ రాధిక రావుల, డిజిటల్ మీడియా కన్వీనర్ కె.గణేష్‌రెడ్డి, కోఆర్డినేటర్ టీమ్ పద్మభూషణరావు, లావణ్య, శ్రీధర్‌రెడ్డి, ప్రవీణ, ప్రియాంక శెట్టి రాజ వర్ధన్‌రెడ్డి, భారతి, జీవన్‌కుమార్, రాజేందర్‌రెడ్డి, ఆపరేషన్ డైరెక్టర్ సుధాకర్‌లతో పాటు పలువురు ప్రముఖులు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# నాంపల్లి ఏపిఎంపై ఫోర్జరీ చిచ్చు..!?

**ఫోర్జరీ సంతకాలు చేసి డబ్బులు డ్రా చేసాడని ఆరోపణలు..!?**

**విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి- మండల సమైక్య సభ్యులు..**

నల్లగొండ(క్రైమ్ మిర్రర్):- జిల్లాలోని నాంపల్లి మండలం ఏపిఎంపై, ఫోర్జరీ చిచ్చు మండల వ్యాప్తంగా దుమారం రేగుతుంది..!? మహిళా సమైక్య సభ్యులకు అధ్యక్షురాలు ఇందిరా, ప్రధాన కార్యదర్శి మాధవి, కోశాధికారి వెంకటమ్మ ఆరోపించారు.. నిబంధనలకు విరుద్ధంగా ఏపిఎం ఫోర్జరీ సంతకాలతో 16700 రూపాయలను డ్రా చెయ్యడం సరికాదన్నారు.. ఓ వ్యవస్థకు మండల అధికారిగా విధులు నిర్వహిస్తూ, ఇల్లీగల్ పనులు చెయ్యటం ఏంటని ముక్కున వేలేసుకుంటున్నారు నాంపల్లి మండల ప్రజలు.. మీటింగ్ ఏర్పాటు చెయ్యకముందే మీటింగ్ ఏర్పాటు చేసినట్లు, రిజిస్టర్ లో ఒక్కరే సంతకాలు చేసి డబ్బులు డ్రా చెయ్యటం వెనుక ఉన్న అసలు మతలబు ఏంటనేది అర్థం కాని పరిస్థితి.. తెలియకుండా ఇలాంటి పనులు ఎన్ని చేశారో అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.. వెంటనే ఉన్నత అధికారులు సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మహిళామణులు కోరుతున్నారు..మరో నగదు బదిలీపై మరో క్రైమ్ మిర్రర్ కథనం ద్వారా మీ ముందుకు.. నిఘా వ్యవస్థ నిద్రిస్తే క్రైమ్ మిర్రర్ కాపు కాస్తుంది..



DISTRICT RURAL DEVELOPMENT AGENCY (SERP) :: NALGONDA DISTRICT

ADVANCE STAMPED RECEIPET

Received with thanks from the Chief Executive Officer, SERP, Hyderabad ,Telangana the sum Rs. 16,700/- (Rupees Sixteen thousand seven hundred only) towards providing of "HUMAN TRAFICING " training to VOAs, VO OB, GENDER Subcommittee members at Mandal level on 19-3-2025 at Nampally Mandal Samakhya Nalgonda.

Rs. 16,700/-

Signature
Stamp

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో రోడ్డు ప్రారంభం

కుత్బుల్లాపూర్, మే 15 (క్రైమ్ మిర్రర్) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం 125 డివిజన్ పరిధిలోని కైసర్ నగర్ లో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో బస్తీ వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తీ వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గత నెల సంప్రదించగా సమ్యసపై వెంటనే స్పందించి ఇంచార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి 22,00,000 రూ మంజూరు చేయించి గురువారము నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి రోడ్డును ప్రారంభించారు. అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి, చింతల్ డివిజన్ అధ్యక్షులు పెరిక శివ, డివిజన్ మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ షఫీ, సమీర్ ఖాన్, ఐ మధ్, ఎం. డీ అజీమ్, ఎం. డీ ఇమ్రాన్, ఆసిఫ్ ఖాన్ , శారీఫ్, జఫ్ఫార్, మహేందర్, ఎం. డి ఆసిఫ్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# అక్రమ ఫైనాన్స్, చిట్స్ నిర్వహిస్తున్న వ్యాపారుల ఇండ్లలో సోదాలు

**62 ఖాళీ బ్యాంక్ చెక్స్, 82 ప్రాంసరీ నోట్లు స్వాధీనం... ఆరుగురిపై కేసు నమోదు**

**ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి**



**ఖమ్మం ( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ) మే15 :** నిబంధనలకు విరుద్ధంగా చిటీలు, ఫైనాన్స్/ గిరిగిరి వ్యాపారం నిర్వహిస్తున్న పలువురి ఇండ్లలో ఖమ్మం టౌన్ డివిజన్ పోలీసులు సోదాలు నిర్వహించినట్లు ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు గురువారం నగరంలోని పాకబండ బజార్, టిఎన్జీవోస్ కాలనీ,వేణుగోపాలనగర్, పంపింగ్ వెల్ రోడ్డు,గాంధీనగర్, ఆల్లీపూరం, కొత్తగూడెం, మంచుకొండ ప్రాంతాలలో నిబంధనలు విరుద్ధంగా నిర్వహిస్తున్న ఆనాధికార చిట్స్, అధిక వడ్డీలతో ప్రజలను పీడిస్తున్న ఫైనాన్స్/ గిరిగిరి వ్యాపారుల ఇండ్లలో ఏకకాలంలో 8 చోట్ల దాడులు నిర్వహించి తనిఖీలు చేసినట్లు తెలిపారు లక్షల విలువ చేసే 62 ఖాళీ బ్యాంక్ చెక్స్, 82 ప్రాంసరీ నోట్లు, 12 చిట్టి బుక్స్ లభ్యమయ్యాయినట్లు తెలిపారు. చిట్ నిర్వహుకులు తమ కస్టమర్ల నుండి సేకరించిన డబ్బును చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేయడం, దౌర్జన్యాలు, దాడులు చేయడం వంటి ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో నగరంలో అక్రమంగా నిర్వహిస్తున్న చిట్స్, ఫైనాన్స్ వ్యాపారుల ఇండ్లలో తనిఖీ చేసి ఆరుగురిలో అక్రమాలు జరుగుతున్నట్లు గుర్తించి వారిపై ఖమ్మం వన్ టౌన్ ,టూ టౌన్, ఖ?నపూరం హవేలీ,రఘునాథపాలెం పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజల అవసరాలను అసరగా తీసుకొని గిరిగిరి పేరుతో అధిక వడ్డీ వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఏసీపీ హెచ్చరించారు. ఎవరైనా ఆనాధికార చిట్టిలు, అక్రమ ఫైనాన్స్ /గిరిగిరి నిర్వహిస్తే స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# అందాల పోటీలతో రాష్ట్రానికి ఏమైనా ప్రయోజనం ఉందా ?

**మండల పరిషత్ కార్యాలయం ముందు మాజీ సర్పంచులు నిరసన**




**భూదాన్ పోచంపల్లి, మే 15(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి లో అందాల పోటీలను నిరసిస్తూ మండల పరిషత్ కార్యాలయం వద్ద సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ప్రపంచ సుందరిలతో తెలంగాణ రాష్ట్రానికి అందాల పోటీలతో రాష్ట్రానికి ఏమైనా ప్రయోజనం ఉందా ?ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు తెలియ చెప్పాలి . తెలంగాణా సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్,, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య లు మాట్లాడుతూ ఓ ప్రభుత్వమా మా సర్పంచులు గ్రామాలలో అభివృద్ధి పనులు చేసి వడ్డీలకు డబ్బులు తెచ్చి అప్పుల పాలై బాధలతో ఆత్మహత్యలు చేసుకుని మరణిస్తుంటే అందాల పోటీలు అవసరమా ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు అవుతున్న స్టేట్ ఫైనాన్స్ నుండి పెండింగ్ బిల్లులు చిల్లి గవ్వ ఇవ్వకపోవడం చాలా అన్యాయం .అందాల పోటీలకు 200 కోట్లు ఎక్కడికెల్లి వచ్చాయి. అప్పుచేసి ఖర్చు పెట్టడం అవసరమా రాష్ట్రంలో ఇప్పటికి సర్పంచులు అనేకమంది ఆత్మహత్యలు చేసుకున్నారు.

# బొర్పాట్ల అరబిందో ఫార్మా పరిశ్రమపై విచారణ




**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 15:** బొర్పట్ల అరబిందో ఫార్మా పరిశ్రమపై వచ్చిన పిర్యాదుల నేపద్యంలో గురువారం సంగారెడ్డి జిల్లా లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ క్షేత్ర స్థాయిలో పర్యటించారు. పరిశ్రమలోని ఉద్యోగాల్లో లోకల్ నాన్ లోకల్ సమస్యలు వచ్చి నందున విచారణ చేపట్టారు. పిర్యాదులు వచ్చినప్పుడు నోటీసులు ఇచ్చి వారి వివరణ కోరుతమని అదనపు కలెక్టర్ విలేఖరులతొ చెప్పారు. అయితే ఈ పరిశ్రమపై చాల ఫిర్యాదులు వున్నాయని ప్రభుత్వం చర్యల గురించి విలేఖరులు పలు ప్రశ్నలు ప్రస్తావించగా చంద్రశేఖర్ సమాధానాలు చెప్పారు. పరిశ్రమ యజమానులకు నోటీసులు ఇచ్చామని వారికి ఒక రోజు సమయం ఇస్తామన్నారు. వారిని రాతపూర్వకంగా వివరణ అడిగామన్నారు. వారు ఇచ్చిన సమాధానాన్ని బట్టి తదుపరి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. పరిశ్రమకు టి ఎస్ ఐ పాస్ వద్ద అనుమతులు పొందారని గ్రామపంచాయతీ కి ఏమి సంబంధం లేదని అన్నారు. పరిశ్రమ నిర్మాణాలు చేపట్టారని ఇంకా ఆపరేషన్ ప్రారంభించలేదని అన్నారు. పరిశ్రమ వారు రాతపూర్వకంగా వివరణ ఇచ్చిన తర్వాత తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అయితే గ్రామస్తులు అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ కి పలు పిర్యాదులు చేశారు. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం, బొర్పాట్ల గ్రామంలోని సర్వే నంబర్ 379 లొ అరబిందో పరిశ్రమ బిల్డింగ్ లకు పర్మిషన్ ఇవ్వడం సరైంది కాదని అన్నారు. ఈ యొక్క కంపెనీ కన్నా అక్కడ ముందు నుంచే ఉన్న జడ్పిహెచ్ఎస్ హై స్కూల్ ఉందని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. పేద విద్యార్థులు ఉన్నట్టు మరిచిపోయి ఈ యొక్క పరిశ్రమలకు అనుమతి ఇవ్వడం చాలా బాధాకరం అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ఉన్న కంపెనీ తోనే ప్రజలు, విద్యార్థులు, యువకులు, మహిళలు అనేక కష్టాలు పడుతున్నారని చెప్పారు. విద్యార్థులు పొద్దున ప్రేయర్ చేసేటప్పుడు కళ్ళు తిరిగి పడిపోవడం, గేమ్స్ ఆడేటప్పుడు శ్వాసక్రియ ఇబ్బందులు, మద్యాహ్న భోజనం టైం లో భోజనం చేద్దాం అంటే ఆ చండాలమైన వాసనకి తినలేకపోవడంతొ ఎవరికీ చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితిలో విద్యార్థులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అది చాలదు అన్నట్టు ఇప్పుడు ప్రభుత్వం కొత్తగా అనుమతులు ఇచ్చిన ఆరబిందో ఫార్మా లిమిటెడ్ యూనిట్ 1 ఓ ఎన్ సి ఓ కంపెనీ జడ్పిహెచ్ఎస్ హైస్కూల్ అఫ్ బోర్పట్ల కి 100 మీటర్ల దూరంలో పెట్టి మరింత ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన చెందారు. గతంలో ఈ పాఠశాల లొ 600 నుంచి 700 మంది విద్యార్థుల సంఖ్య ఉండేదని ప్రస్తుతం 200 నుంచి 300 మధ్య విద్యార్థులు ఉండడం బాధాకరమైన విషయం అని ఆందోళన చెందారు. ఫార్మా కొత్త ప్లాంట్ పాఠశాలకు దగ్గరగా ఉన్నది కావున ఈ ఒక్క ప్లాంట్ యొక్క అనుమతులను రద్దు చేయాలని కోరారు. గతంలో స్కూల్ కి ఆఫ్ కిలోమీటర్ దూరంలో ఉన్న ఎస్బి ఆర్గానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రమాదానికి గురి అయినప్పుడు జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ యొక్క భవనం అద్దాలు పగిలిపోలిపోవడం, గోడలకు పగుళ్లు రావడం వంటి ప్రమాదం జరిగిందని గుర్తు చేశారు. ఆ సమయంలో విద్యార్థులు లేరు కావున ఏ ప్రమాదం జరగలేదని, విద్యార్థులు ఉంటే ఎంత ప్రమాదం జరిగేదో ఉహించుకుంటెనే ఎంతో భయం వేస్తోందని గుర్తు చేశారు. అరబిందో కొత్తగా నిర్మిస్తున్న ఇంకో పరానియం బయోలాజిస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ వంద మీటర్ల ఆవల కూడ లేదని తెలిపారు. విద్యార్థులను, పేద ప్రజలను మదిలో పెట్టుకుని ఇకపై ప్రభుత్వం కొత్త కంపెనీలకు, పరిశ్రమలకు ఎటువంటి అనుమతులు ఇవ్వకండని అర్జిస్తూ అదనపు కలెక్టర్ ని వేడుకున్నారు. ఇట్టి విషయాన్ని గతంలో అధికారులు దృష్టికి తీసుకొచ్చినా సమస్యల పైన ఎటువంటి విచారణ జరుపలేదు. నామమాత్రపు తనిఖీలు చేసి డిపిఓ చేతులు దులిపేసుకున్నారని పిర్యాదు చేశారు. అంతే కాకుండా బోర్పట్ల గ్రామంలోని భీముని చెరువు, కంసానికుంట, న్యారేటి కుంటలు కబ్జాలకి గురి అయ్యాయని తెలిపారు. న్యాలేటి కుంట ను అరబిందో ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ యూనిట్ వన్ పెద్ద మొత్తంలో కబ్జా చేసిందని చెప్పారు. కంసాని కుంట, న్యారేటి కుంటను, భీముని చెరువును సర్వే చేసి ఎంత కబ్జాయిందో అంత ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకోవాలని అధికారులను కోరారు. గతంలో సునీత లక్ష్మారెడ్డి మంత్రిగ ఉన్నప్పుడు తెచ్చుకున్న లిఫ్ట్ ఇరిగేషన్ పైప్ భూభాగంలో తెరాణ్యం బయాలజీ ప్రైవేట్ లిమిటెడ్ అనే కొత్త ఫ్యాక్టరీ నిర్మించడం జరుగుతుందని గ్రామస్తులు అధికారులు దృష్టికి తెచ్చారు. ఈ యొక్క పరిశ్రమ నిర్మించక ముందు నుంచి తాము ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కి ఏ ఈ ఈ కి డి ఈ కి పలుమార్లు అర్జీ పెట్టుకున్న ఏమీ లాభం లేకుండా పోయిందని పిర్యాదు చేశారు. రైతులు భీముని చెరువు కింద 350 ఎకరాల పంట సాగు చేయలేక పోతారు భవిష్యత్తులో అని అన్నారు. ఎందుకంటే ఈ పరిశ్రమ ఆ యొక్క లిఫ్ట్ ఇరిగేషన్ పైపు ద్వారా చెరువులోకి వ్యర్థాలు చేరుస్తుందని చెప్పారు. కాబట్టి న్యారేటి కుంట రైతులకు గాని కంసన్ కుంట రైతులకు గాని ఇదే దుస్థితి కలిగింది. భవిష్యత్తు లొ కంపెనీలోన ఉన్న పైపులు పగిలిపోతే ఎవరు బాధ్యత వహిస్తారు అని ప్రశ్నించారు. నష్టపోయేది రైతులు మత్స్యకారులు దీనివల్ల తీవ్ర నష్టం కలుగుతుందని ఆవేదన చెందారు. బొర్పాట్ల ప్రజలకు, మత్స్యకారులకు ఈ సమస్య నుండి దీర్ఘకాల పరిష్కారం చూపాలని జరపాలని అర్జిస్తూ ఎంక్వయిరీలు వేసి తమ బొర్పాట్ల ప్రజలకు, యువతకు, చేకూర్చాలని అధికారులను కోరారు.

